తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 28-03-2024 | పేజీల్-12

# తెలంగాణలో మండుటెండలు

## భగభగమంటున్న సూరీడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్,మార్చి27: తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుతన్నాడు. మంగళవారంఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఆరుబయట పనిచేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 మిగతా 2లో..





# రాజేంద్రనగర్‌లో కొత్త హైకోర్టు

## శంకుస్థాపన చేసిన సుప్రీం సిజె చంద్రచూడ్

హైదరాబాద్,మార్చి27: రాజేంద్రనగర్‌లో నూతన హైకోర్టు నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేశారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో సీజేఐతో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మిగతా 2లో..

### కేసీఆర్, కేటీఆర్‌ల ఆదేశాలతోనే

# ట్యాపింగ్

## మాజీ ఎంపి, కాంగ్రెస్ నేత మధుయాష్కీ ఆరోపణ

హైదరాబాద్,మార్చి27: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏ1, ఏ2 ముద్దాయిలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో కానిస్టేబుల్ బదిలీ కావాలన్నా కేటీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే చేసేవారని మిగతా 2లో..



# రాష్ట్రంలో బీజేపీకే మెజార్టీ సీట్లు



## రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఎంపీ సీట్లను సాధిస్తాం కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి27: తెలంగాణలో ఈసారి బీజేపీ మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకోబోతున్నదని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సహా, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే బీజేపీ కార్యక్రమాల్లో పాల్గొన్నారని, వారి పర్యటనల సందర్భంగా ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. ఇప్పటికే ఆయా స్థానాల్లో బలమైన అభ్యర్థులను ప్రకటించినట్లు పేర్కొన్న కిషన్ రెడ్డి.. డోర్ టు డోర్ వెళ్లి ప్రజలను కలుస్తున్నామని, రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఎంపీ సీట్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అంబర్ పేట్ అసెంబ్లీ సెగ్మెంట్ లోని గోల్నాక డివిజన్ శ్రీనివాస్ టవర్స్ కదిరి భాగ్, శంకర్ నగర్ బస్తీలో పర్యటించారు. అనంతరం సనత్ నగర్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రామ్ గోపాల్ పేట్, కాబ్రా కాంప్లెక్స్, పాన్ బజార్, రాణిగంజ్, ప్యాట్నీ, కలాసిగూడ, ఓల్డ్ బోయిగూడా, నాలా బజార్, మొండా మార్కెట్ బస్తీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల ప్రచార కార్యక్రమం మిగతా 2లో..

# తెలంగాణలో మండుటెండలు

మొదటిపేజీ తరువాయి..

జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఆరుబయట పనిచేసే వారు, మధ్యాహ్నం పూట ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లకపోవటమే ఉత్తమని చెబుతున్నారు. కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తలపై టోపీ వంటి ధరించాలని చెబుతున్నారు. వడదెబ్బకు గురి కాకుండా నీళ్లు ఎక్కువగా తాగాలని.. పండ్ల రసాలతో పాటు కొబ్బరినీళ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. మసాలా ఫుడ్స్‌కు దూరంగా ఉండి తేలికైన ఆహారం తీసుకోవాలని అంటున్నారు.

# రాజేంద్రనగర్‌లో కొత్త హైకోర్టు

మొదటిపేజీ తరువాయి..

సీజేఐ అన్నారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సకల హంగులతో 100 ఎకరాల్లో రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణం చేపట్టనున్నారు. హైకోర్టుకు కేటాయించిన స్థలంలో ఆధునిక వసతులతో హైకోర్టు భవనంతో పాటు జడ్జిలకు నివాసాలను కూడా నిర్మించనున్నారు

## దానం నాగేందర్‌ది పార్టీలు మారే చరిత్ర

### రేపు పార్టీ మారదని చెప్పగలమా?
### దానంపై కాంగ్రెస్ నేత రాజు యాదవ్ విమర్శలు

హైదరాబాద్,మార్చి27: దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ కేటాయించడంపై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాజాగా ఆ పార్టీకి చెందిన మరోనేత దానంకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేయడం దుమారం రేపుతున్నది.కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ టికెట్ దానం నాగేందర్‌కు ఇవ్వడంపై కాంగ్రెస్ నేత రాజు యాదవ్ దానంపై విమర్శలు గుప్పించారు. బలమైన నేత అనుకుని టికెట్ ఇచ్చారు. నా దృష్టిలో ఆయన బలమైన నేత కాదని ఆరోపించారు. పార్టీలు మారి వచ్చిన నేత రేపు గెలిస్తే పార్టీ మారదని గ్యారంటీ లేదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ టికెట్ ఎలా తీసు కుంటాడు? కాంగ్రెస్ హై కమాండ్ టికెట్ ఇచ్చింది కాబట్టి మేము వ్యతిరేకించడం లేదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయాలని డిమాండ్ చేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తూ ముందు స్పీకర్ కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆయన చర్య తీసుకోలేదు కాబట్టి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశానని రాజు యాదవ్ తెలిపారు. దానం నాగేందర్ ఇలా పోటీ చేస్తే గెలవడు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తే గెలుస్తాడని చెప్పారు. దానం కోవర్ట్ కాదు అనిపించుకోవాలి అంటే ఆయన రాజీనామా చేసి పోటీ చేయాలి. లేందంటే దానం నాగేందర్‌ను మేము కోవర్టుగా భావిస్తామన్నారు.

## 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో 5కె రన్

ఎల్లారెడ్డి,మార్చి27: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. ఎల్లారెడ్డి ఆర్డీవో, జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గ అసిస్టెంట్, రిటర్నింగ్ అధికారి మన్నే ప్రభాకర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, ఆర్ఐ శ్రీనివాస్, రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు విద్యార్థులు, పాల్గొన్నారు.

### కేసీఆర్, కేటీఆర్‌ల ఆదేశాలతోనే

# ట్యాపింగ్

మొదటిపేజీ తరువాయి..

ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కి ప్రధాన కారణం వారిద్దరే అని.. వారికీ జైలు శిక్ష పడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని విమర్శించారు. 'తిండి లేకుండా బతకవచ్చు గానీ స్వేచ్ఛ లేకుండా బతకలేం. మానవ హక్కులను కాలారాస్తూ ట్యాపింగ్ చేయడం క్షమించరాని నేరం. భువనగిరి నుంచి నన్ను పోటీ చేయాలని రాజగోపాల్ రెడ్డి కోరారు. నన్ను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని రాజగోపాల్ అంటున్నారు. నాకు పోటీ చేయడం ఇష్టం లేదని చెప్పా. స్వాతంత్ర్యానంతరం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారంతా నక్సలిజం వైపు మళ్లారు. ఉమ్మడి రాష్ట్రంలో కమ్మ, రెడ్లు రాజ్యమేలారు. తెలంగాణ వచ్చిన తర్వాత రావులు రాజ్యం ఏలారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా జరుగుతోంది' అని మధుయాష్కీ అన్నారు.



# రాష్ట్రంలో బీజేపీకే మెజార్టీ సీట్లు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమైందని కిషన్ రెడ్డి తెలిపారు. "తెలంగాణలో నిర్వహించిన ఐదు బీజేపీ కార్యక్రమాల్లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే అభ్యర్థుల పేర్లు ప్రకటించాం. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాం. ప్రధానంగా భారీ బహిరంగ సభల కంటే.. డోర్ టు డోర్ వెళ్లి ప్రజలను కలిసి మాట్లాడాలని నిర్ణయించాం. రాష్ట్ర స్థాయి నాయకుడు గానీ, జిల్లా స్థాయి నాయకుడు గానీ ప్రతి ఒక్కరూ డోర్ టు డోర్ వెళ్లే కార్యక్రమంలో విధిగా భాగస్వామ్యులయ్యేలా ప్రణాళిక రూపొందించాం. దేశవ్యాప్తంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మోడీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణలో కూడా.. డబుల్ డిజిట్ పార్లమెంట్ సభ్యులు గెలిచే అవకాశం ఉన్నది. అన్ని ప్రాంతాల్లో కూడా ప్రజలు బీజేపీకి సానుకూలంగా స్పందిస్తున్నారు"అని కిషన్ రెడ్డి తెలిపారు. గతంలో బీఆర్ ఎస్ కు, కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలు.. ఈసారి మాత్రం బీజేపీకే ఓటేస్తామని చెబుతున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. "ఈసారి దేశం కోసం ఓటేస్తాం.., అభివృద్ధికే ఓటేస్తాం, మా పిల్లల భవిష్యత్ కే ఓటేస్తాం.. అని తెలంగాణల ప్రజలు అంటున్నారు. ప్రజలు మ-రోసారి మోడీని ప్రధాన మంత్రిగా చూడాలనుకుంటున్నారు. ఆయనను ఆశీర్వదిస్తున్నారు. అందుకే తప్పకుండా బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లు సాధిస్తుంది. ఈసారి తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఆవశ్యకత లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటే. ఇందులో ఏ పార్టీకి ఓటు వేసినా వృథానే అవుతుంది"అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలి

కొత్తగూడెం,మార్చి27: జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే



40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువ అయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

## కెసిఆర్ పాలనలో ఆధ్యాత్మిక కేంద్రంగా తెలంగాణ

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సిద్దిపేట,మార్చి27: కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ శ్రీ వేణుగోపాల స్వామి వారి తిరు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరంపల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా కేసీఆర్ దేవాలయాల పునరుద్ధరణకు పాటుపడ్డారన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ పరిశీలన

– జిల్లా అధికారులతో కలిసి పోలింగ్ స్టేషన్ పరిశీలన చేపట్టిన జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



**కొడంగల్, మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ ::** శాసనమండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికకు సంబంధించి కొడంగల్ నియోజకవర్గం లో 56 మంది ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలోని పేర్లను సరిచూసుకొని పోలింగ్ కేంద్రంలోకి ఓటరుకు ప్రవేశం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యుత్తు అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీవో ఉషశ్రీ, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బషీరాబాద్ మండలంలో
# బుయ్యాని సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ మార్చి 27 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో స్టేషన్ వెనకాల రైస్ మిల్ నందు బుధవారం రోజు బుయ్యాని సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి వారికి శాల్వా పూలమాలతో, గజమాలతో, సత్కరించి, కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్,మాజీ సర్పంచ్ ప్రియాంక శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శంకరప్ప, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, రాము నాయక్,నరేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, యూత్ ప్రభంజనం శ్రీనివాస్, సిద్దు, రాజన్న,వివిధ గ్రామ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఎస్ఐ
# కుటుంబానికి చెక్కును అందజేసిన ఎస్పి కోటిరెడ్డి




**వికారాబాద్ ప్రతినిధి,మార్చి 27(ప్రజా జ్యోతి):** తాండూర్ పోలీస్ స్టేషన్లో పని చేస్తూ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ఐ గంగయ్య కుటుంబ సభ్యులకు భద్రత నుండి వచ్చిన 16 లక్షల రూపాయల చెక్కు, విడో ఫండ్ నుండి వచ్చిన 10,000 రూపాయల చెక్కు జిల్లా ఎస్పి కోటిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, పోలీస్ డిపార్ట్మెంట్లో పని చేసి రిటైర్డ్ అయినా అధికారుల వారి కుటుంబ సభ్యులు, ఏదైనా కారణాలతో పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులు ఎప్పటికీ పోలీస్ డిపార్ట్మెంట్ కుటుంబంలో సభ్యులే, ఎల్లప్పుడు పోలీస్ కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటామన్నారు. ఏదైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే నేరుగా కలిసి తమ సమస్యలను చెప్పుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఒ జోతిర్మని, బడ్జెట్ సూపరింటెండెంట్ మోహనప్ప తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

– తడి పొడి చెత్త పై నిర్లక్ష్యం వీడాలి – జిల్లా పంచాయతీరాజ్ సుధారాణి





**తాండూర్ మార్చి 27 ప్రజాజ్యోతి :-** ప్రస్తుత వేసవిలో ప్రజలకు ఎవరికీ కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి సుధారాణి గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం తాండూరు మండలం బెల్కటూరు, కరణ్ కోట్ గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా గ్రామాలలో ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ పారిశుద్ధ్య పనులు, కంపోస్ట్ ఎరువు తయారీ , త్రాగునీటి సప్లై, వైకుంఠధామం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీ ఇలలో నమోదు చేసే అన్ని రికార్డులను పరిశీలించారు. విధి నిర్వహణలో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించే దిశగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీపీవో తో పాటు తాండూర్ ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, ,ఎంపీవో రతన్ సింగ్, ,ఎపిఓ నరోత్తం రెడ్డి,, కరణ్ కోట్ ఎంపిటిసి రాజ్ కుమార్, ఏఈలు సాయి ప్రణీత్,, ప్రతిభ పంచాయతీ కార్యదర్శులు ఆనందరావు, పార్వతమ్మ, కరోబర్ నర్సింలు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా గోవా బీచ్‌లో
# బుయ్యాని సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలియజేసిన బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**బషీరాబాద్ మార్చి 27 ప్రజా జ్యోతి** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యాని సత్యనారాయణ రెడ్డి, జన్మదిన వేడుకలు బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవా బీచ్ లో కేక్ కట్ చేసిన, నారాయణ రావు మహారాజు అభిమానులు కొర్విచెడ్ ఎంపిటిసి శ్రీనివాస్, ఎంపీటీసీ రేఖ పవన్ ఠాకూర్, మాజీ వైస్ ఎంపీపీ ఉల్లప్ప,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు గౌడ్, మాజీ ఎంపీటీసీ నరేష్, దన్ సింగ్, వీరేశం, బుయ్యాని సత్యనారాయణ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెూమియో వైద్య
# అందరూ వినియోగించుకోవాలి: డాక్టర్ ఆర్ సునీత

– దీర్ఘకాలిక మరియు సీజన్ వ్యాధులకు కూడా చికిత్స కలదు




**నవాబుపేట్ మార్చి 27 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రభుత్వ హెూమియో వైద్యశాల లో వైద్యం ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, హెూమియోపతి వైద్యంలో కూడా అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయబడుతుందని డాక్టర్ ఆర్ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ముఖ్యంగా కిడ్నీ స్టోన్స్, తుమ్ములు ,వెరికోస్, జ్వరం, జలుబు, రుమాటాయిడ్, ఆర్థరైటిస్, జిఐటి మొదలగు సమస్యలతో పాటు ఫైల్స్, ఫిస్టులా (అనోరెక్తల్ డిజార్డర్స్), వెన్నునొప్పి, మోకాళ్ళ నొప్పులు అంటే తాత్కాలిక వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులైన పక్షవాతం, సయాటికా, సర్వైకల్, స్పాండిలోసిస్, ఉబకాయం వంటి వ్యాధులకు కూడా హెూమియోపతిలో వైద్య అందుబాటులో ఉందని తెలిపారు. అత్యవసరమైన చికిత్స తప్ప వ్యాధులన్నిటికోసం వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనేక రకాల ఆస్పత్రిలో చుట్టూ తిరుగుతూ ఉన్నటువంటి వారికి కూడా మన నవాబుపేట్ మండల కేంద్రంలో హెూమియోపతి వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఈ వైద్యాన్ని మండల పరిధిలోని ప్రతి గ్రామంలోని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

# గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయించుకోవాలి



**ధారూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి)** గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పకుండా చేయించుకోవాలని ధారూర్ హెచ్.పీగ్యాస్ డీలర్ యూనుస్ ఇబ్రహీం తెలిపారు. మండలంలోని ఈకేవైసీ చేసుకొని వంట గ్యాస్ వినియోగదారులు ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే ఈ నెల 31 వ తేదీ వరకు అవకాశం ఉందని అన్నారు.అవకాశన్ని మండల వంట గ్యాస్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే వారే ఉపాధ్యాయులు

## – రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 27(ప్రజా జ్యోతి):** మట్టిలో మాణిక్యాలను వెలికితీసే వారు ఉపాధ్యాయులని, ఉపాధ్యా య వృత్తి అన్ని వృత్తులలో కంటే పవిత్రమైనదని తెలంగాణ బిసి కమీషన్ సభ్యుడు ఎన్.శుభప్రద్ పటేల్ అన్నారు. గురువారం నాడు స్థానిక కెబిఆర్ ఫంక్షన్ హాల్లొల్ లో పి ఆర్ టి యు తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలంపల్లి తెలుగు ఉపాధ్యాయులు కె.మారుతి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాద్యాయ వృత్తికి న్యాయం చేస్తూ సామాజిక,తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలలో కూడా మారుతి కీలక భూమిక పోషించారని అన్నారు. ఆయన పదవీ విరమణ తరువాత సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ సంతోషకర జీవితం గడపాలని కోరారు. కార్యక్రమంలో పి.ఆర్.టి.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి మాట్లాడు తూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ సంఘం ముందు ఉందని,ఈ సంఘం లో సభ్యులుగా,పలు పదవులను నిర్వర్తిస్థూ ఎనలేని సేవలు చేశారన్నారు. మారుతి పదవి విరమణ కార్యక్రమం వారి తల్లిదండ్రుల కళ్ళ ముందు జరగడం అదృష్టదాయకమన్నారు. కార్యక్రమంలో పి.ఆర్.టి యు.తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకెశవరెడ్డి. వికారాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడియాల చంద్రశేఖర్,అమరనాథ్, వివిద మండలాల బాధ్యులు,వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షులు కె శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, దేవ దాస్, శాతవాహన సంఘం నాయ కులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన మారుతి ని ఘనంగా సన్మానించారు.

### ఘనంగా శ్రీ జగద్గురు

# బసవ లింగేశ్వర మహాస్వామి ఆరాధన ఉత్సవాలు

## – పూజ్య శ్రీమాన్ జగద్గురు డాక్టర్ సిద్ధమహా లింగేశ్వర స్వామి





**కొడంగల్ మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల నిరంజన మఠంలో బుధవారం శ్రీ జగద్గురు బసవ లింగేశ్వర మహాస్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నిరంజనమఠంలో శ్రీ జగద్గురు బసవలింగేశ్వర ఆరాధన మహొత్సవాలు పూజ్య శ్రీమాన్ జగద్గురు డాక్టర్ సిద్ధ మహాలింగ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఉదయం 7 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం 10 గంటలకు స్వామివారి పల్లకి సేవతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి వీరశైవులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు గైకొన్నారు అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదముల వితరణ గావించారు . అనంతరం తెలంగాణ శాసనసభ నూతన ఎన్నికల తరువాత రాజకీయాలలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన వీరశైవులు వివిధ హొదాలకు ఎన్నికైన వారికి పూజ శ్రీమాన్ డాక్టర్ సిద్ధమహాలింగస్వామి వారు సాలువా పూలమాలలతో సత్కరించారు. మొదటగా మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డికీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శిగా కంటి సురేష్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ తరఫున హస్నాబాద్ మల్లేశం , భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా సూరారం రాకేశ్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ వీరసేవులు పురాణ ఇతిహాసాలలో కూడా వీరశైవుల పాత్ర చాలా విశిష్టమైనదని కలికాలంలో కూడా వీరశైవులు తమ ధర్మాన్ని పాటిస్తున్నారని ఇప్పుడున్న పరిస్థితులలో వీరశైవులు తమ ధర్మాన్ని పాటిస్తూ ధర్మబద్ధంగానే రాజకీయాలలో రాణిస్తూ ప్రజలకు చెరువుగా ఉండడం చాలా సంతోషించ తగ్గ విషయమని . వీరశైవుల సమాజం వీరశైవులకే కాకుండా ఇతర కులాల వారికిని చేరదీస్తూ తరతరాలుగా వస్తున్న మఠం పరంపరలో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని విద్య వైద్యం తో పాటు అన్నదాన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. ఇదంతా వీరశైవుల సమాజం చలువ వల్ల నేనని ఎల్లవేళలా వీరశైవులు జాగరుకులై ఉండి బసవలింగేశ్వర స్వామివారి బోధనలతో నిత్య జీవితాన్ని గడపాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశముక్, మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి , బిజెపి పార్టీ నాయకుడు గంటి సర్వేశ్ , బుక్క విజయకుమార్ , బుక్క బాల ప్రకాష్ , గంతల సంగప్ప , సత్య కుమార్, శంకర్ లింగం, మరియు తదితర గ్రామాల వీరశైవ సమాజం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 న పరిగి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం




**పరిగి, మార్చి 27 : (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా పరిగి మండలం ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఏప్రిల్ 2 న మంగళవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కరణం అరవింద్ రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 2 మంగళవారం న ఉదయం 11.00 గంటలకు మండల ఉపాధ్యక్షులు, ఎం.పి.టి.సి. సభ్యులు, కోఆప్టెడ్ సభ్యులు, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు అలాగే డివిజన్ స్థాయి అధికారులు సమావేశానికి హాజరు కావాల్సిందిగా అదేవిధంగా సమస్త మండల స్థాయి అధికారులు తమ శాఖ అభివృద్ధి కార్యక్రమములపై పూర్తి సమాచారముతో సకాలములో హాజరు కావాల్సిందిగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కోరారు.

# స్థానిక సంస్థల పోలింగ్ స్టేషన్‌ని పరిశీలించిన వాణిశ్రీ ప్రసాద్ ఐఏఎస్



**కొడంగల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్** స్థానిక సంస్థల ఓటింగ్ ప్రక్రియ గురువారం జరగనుండడంతో కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం:2 ఎంపీడీవో ఆఫీస్ ను స్థానిక సంస్థల బై ఎలక్షన్ అబ్జర్వేషన్ ఆఫీసర్ వాణిశ్రీ ప్రసాద్ ఐఏఎస్ తనిఖీలు నిర్వహించారు . కొడంగల్ నియోజకవర్గానికి చెందిన మూడు మండలాలు బొమ్రాస్పేట్ కొడంగల్ దౌల్తాబాద్ మండలాలకు చెందిన 56 మంది పలు రాజకీయ హొదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు గురువారం ఓటింగ్ లో పాల్గొంటున్న సందర్భంలో తనిఖీలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కు కోడంగల్ మండల కేంద్రంలో ఉన్నందున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును కోడంగల్ మండల కేంద్రంలో గల ఎంపీడీవో ఆఫీసులో తన ఓటును వినియోగించుకోవడానికి వస్తుండొచ్చని అందులో భాగంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు కాడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి కోడంగల్ మండల తాసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో ఉషశ్రీ , తదితర అధికారులు పాల్గొన్నారు.

### విశ్వవిద్యాలయాలలో బోధన

# విధి విధానాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## – రసాయన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ డేవిడ్



**వికారాబాద్ ప్రతినిధి మార్చ్ 27 (ప్రజా జ్యోతి):** దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో బోధన విధి విధానాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. డేవిడ్ తెలిపారు. బుధవారం వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులందరికీ దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లోని వివిధ సబ్జెక్టుల్లో పీజీలు గాని న్యాయ పరిపాలన శాస్త్రాల అధ్యయనాలు గాని వాటి విధివిధానాలు ఎప్పుడు ఎక్కడ ఏ రకంగా పరీక్షలు నిర్వహిస్తారు వాటికి విద్యార్థులు ఎలా ప్రిపేర్ కావాలో తదితర అంశాలపై అవగాహన కలిగించారు. విద్యార్థులు ఉత్సాహంగా విని సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ చర్చా కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వికారాబాద్ తాత్కాలిక ప్రిన్సిపాల్ చిన్న సోమన్న , కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ చెన్నయ్య సీనియర్ అధ్యాపకులు అయిన డాక్టర్ డి. నారాయణ రావు తో పాటు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిని గెలిపించుకుందాం

## – తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ విజ్ఞప్తి



**కొత్తూరు మార్చి 27 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఉప సర్పంచ్ గా జడ్పిటిసి గా ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పనిచేసి స్థానిక సంస్థల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న యువ నాయకుడు, రైతుబిడ్డ నవీన్ కుమార్ రెడ్డి అని.. పాలమూరు జిల్లా ప్రజల గొంతుకగా శాసన మండలిలో ప్రతినిధిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ బి-ఫారంలపై గెలిచిన ఓటర్లే మెజారిటీగా ఉన్నా అక్రమ పద్ధతిలో గెలవడానికి వేల కోట్ల రూపాయల ఆస్తిపరున్ని ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టిందని రాజా వరప్రసాద్ అన్నారు.రేపు జరిగే ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డి విజయం ఖాయమని రాజ వరప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అండ

– టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు



**కూకట్‌పల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమం 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మరియు కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలబడ్డారని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరైతే తోడుగా ఉంటారో వారిని ఎప్పటికీ మర్చిపోమని, తిరిగి మళ్ళీ అఖండ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సహకరించకున్నా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్న ఉద్దేశంతో సంకల్పించుకున్నానని, అలాగే బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతుందని, నేడు కనీసం ఎవరితో మాట్లాడినా కూడా ఇతర పార్టీలోకి వెళ్తున్నారన్న గుసగుసలు వినబడటం ఎంతో బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఏడు నియోజకవర్గాల్లో అందరూ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు కృషి చేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# టిఆర్ఎస్ పార్టీకి మరో షాక్

– కాంగ్రెస్ పార్టీలోకి కొత్తూరు మండల వైస్ ఎంపీపీ శోభా లింగం నాయక్

**కొత్తూరు మార్చి 27 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల వైస్ ఎంపీపీ శోభ లింగం నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరరారు. బుధవారం షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరినట్టు ప్రకటించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి కొత్తూరు కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి ఆగిరూ శేఖర్ గుప్తా లాలూ నాయక్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

– ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

– కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత





**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ %శ్రీ% ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం జనహిత సేవా సమితి తో ఎన్ఎస్-ఎస్ యూనిట్ %శ్రీ% సమన్వయం చేసుకొని విద్యార్థుల రక్త నమూనాలు మరియు హిమోగ్లోబిన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అమ్మాయిలకు ఎనిమియా ప్రాబ్లం ఉన్నవారికి ఐరన్ మరియు పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ కూడా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కాంచనలత మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. ఉచిత వైద్య శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. విద్యార్థులంతా ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలన్నారు. ఉచిత వైద్య శిభిరంతో విద్యార్థుల బ్లడ్ గ్రూపు హిమోగ్లోబిన్ శాతం తెలుసుకున్నారని ఎన్ఎస్ఎస్ యూనిట్ %శ్రీ% ప్రోగ్రాం ఆఫీసర్ జ్యోతి అన్నారు.జనహిత సేవా సమితి నరసింహమూర్తి మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరం ద్వారా పేద విద్యార్థులకు వైద్యాన్ని అందించడమే మా లక్ష్యం అన్నారు. ఈ వైద్య శిబిరానికి చేవెళ్ల ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు అనురాధ, షేక్ మహబూబ్, రూప్నా రవీంద్రన్, మల్లయ్య, వైష్ణవి, సతీష్, రవీందర్ శకుంతల, వెంకటేశ్వర్లు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# పని మనుషులను గౌరవించేందుకు కార్యక్రమం

– కోలిన్ 'చమక్ నయీ సోచ్‌కి' సందేశాత్మక కాంపైన్




**హైదరాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** ఇళ్లల్లో పని చేసే వారి గౌరవార్థం, వారి పట్ల చూపించే వివక్షా పద్ధతులను నివారించడంలో ప్రజలను ప్రోత్సహించడానికి భారత దేశపు నంబర్ 1 గ్లాస్, ఇంటి క్లీనర్ బ్రాండ్ కోలిన్ 'చమక్ నయీ సోచ్ కి' ప్రేరేపిత కాంపైన్ ను ప్రారంభించినట్లు హైజీన్, రెకిట్ దక్షిణాసియా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ సౌరభ్ జైన్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటి పని మనుష్యులకు ఇంట్లో మిగిలిపోయినవి లేదా పాత దుస్తులు ఇవ్వడం, వారికి వేరుగా పాత్రలు కేటాయించడం వంటి పద్ధతులకు స్వస్తి చెప్పి వారిని కూడా కుటుంబంలో ఒకరిగా భావించే సమానత్వం భావనను అలవరచు కోవలసిందిగా ఈ కాంపైన్ వినియోగదారులను అభ్యర్థిస్తుందని అన్నారు.

# డిజిటల్ గోల్డ్ సేవింగ్స్‌లో 'జార్' వినూత్న విధానాలు



**హైదరాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** యువ పెట్టుబడిదారులు డిజిటల్ గోల్డ్‌పై మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని జార్ సంస్థ వ్యవస్థాపకులు నిశ్చయ్, మిశబ్ అష్రఫ్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా డిజిటల్ గోల్డ్ సేవింగ్స్‌కు చెందిన యాప్ 'జార్' ఇరవై మిలియన్ల మార్క్‌కు చేరుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. సేవింగ్స్ విషయంలో 'జార్' ఆచరిస్తున్న వినూత్న విధానాలు, కస్టమర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్‌తో, సులువైన కస్టమర్ చర్యలు, సరికొత్త డిజైన్‌తో ఏకంగా ఇరవై మిలియన్ల మార్క్‌ను అందుకుందని అన్నారు. దేశ జనాభాలో 53 శాతం మంది బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

# జల సంరక్షణ అందరి బాధ్యత

– సినీ రచయిత, నటుడు తనికెళ్ల భరణి




జల సంరక్షణ గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సినీ రచయిత, నటుడు తనికెళ్ల భరణి అన్నారు. ఈ మేరకు బుధవారం జలమండలి, గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సీనియర్ సినీ నటులు తనికెళ్ల భరణి చేతుల మీదుగా బ్రోచర్ని ఆవిష్కరించారు. తదనంతరం యూసఫ్ గూడా ప్రధాన కూడళ్లలో ప్రచార రథంతో ర్యాలీ నిర్వహించారు. గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ర్యాలీని ప్రారంభించగా సంస్థ కోఆర్డినేటర్స్ డోర్ టు డోర్ కరపత్రములను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తనికెళ్ళ భరణి మాట్లాడుతూ మనం తగిన విధంగా స్పందించకపోతే భవిష్యత్ తరాలకు మిగిలేది కన్నీరే అన్నారు. అందుకు ఉదాహరణలు కోకోలలుగా ఉన్నాయన్నారు. తమిళనాడు కర్ణాటక కెప్టెన్ లాతూర్ లాంటి నగరాల పరిస్థితిని మనం చూస్తూనే ఉన్నామన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ నివాసయోగ్యాలలో ఇంకుడు గుంతను తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు. వాటర్ సేవ్ కోసం ఆయన వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి నినాదించినారు. అనంతరం గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జలమండలి, తమ సంస్థ ఆధ్వర్యంలో డివిజన్ 6 పరిధిలో మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం నుండి మార్చి 28 వరకు ఆయా కాలనీలలో పాఠశాలల్లో ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల ప్రతినిధులు గాంధారి ప్రభాకర్ డాక్టర్ టి.సురేందర్, విజయ, ప్రతాప్ మహారాజ్, చైతన్య రెడ్డి, శివారెడ్డి, రఘు, ప్రణీత్ రెడ్డి, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణకు కాలనీ సంఘాలు చొరవ చూపాలి

– జల మండలి డిజీఎం వాహెబ్ పిలుపు



హైదరాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి) : జల సంరక్షణకు కాలనీ సంఘాలు చొరవ చూపాలని జల మండలి డిజీఎం వాహెబ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఎస్సార్ నగర్ డివిజన్ 6 లో గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ బెస్ట్ సంక్షేమ సమితి కార్యాలయంలో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలమండలి డీజీఎం వాహెబ్ విచ్చేసి మాట్లాడుతూ జల సంరక్షణ కోసం జలమండలి స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం కోసం సలహాలు సూచనలు కావలసినవారు కార్యాలయ సిబ్బందిని లేదా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులను సంప్రదించవచ్చున్నారు. గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో జల ప్రతిజ్ఞ కార్యక్రమాలను గాంధీ సంస్థలను ఆధ్వర్యంలో గాంధీ సమస్యల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సూచన మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్ ప్రతినిధులు విజయ ప్రతాప్ మహారాజ్, శ్రీనివాస నగర్ కాలనీ సంక్షేమ సమితి ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ రవీందర్, జిల్లా మండలి మేనేజర్ సూర్య ప్రకాష్, సిబ్బంది సంస్థ ప్రతినిధులు శివారెడ్డి, రఘు, సాయి చరణ్, ప్రణయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 28న సికింద్రాబాద్

## జింఖానా మైదానంలో హునార్ మహోత్సవం ప్రారంభం




శేరిలింగంపల్లి, మార్చ్ 27 (ప్రజాజ్యోతి): ఈనెల 28న సికింద్రాబాద్ జింఖానా మైదానంలో హూనార్ క్రాఫ్ట్, క్యూజన్,మ్యూజిక్ మహోత్సవం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 28వ తేదీ నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహోత్సవంలో దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల నుండి ఎగుమతి చేసిన హ్యాండీక్రాఫ్ట్, హ్యాండ్లూమ్ ప్రత్యేకమైన వివిధ రకాల ఉత్పత్తుల తో పాటు వివిధ దేశాలు రాష్ట్రాలకు చెందిన తిను బండారాలను వంటకాలను కూడా ఈ మహోత్సవంలో ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళా ప్రదర్శన కూడా ఈ మహోత్సవంలో ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఈ ప్రదర్శనకు వచ్చే వారందరికీ ఉచిత ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు.

### మల్కాజ్గిరి పార్లమెంట్

## అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని కలిసిన పలువురు నాయకులు



కూకట్ పల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి) : మల్కాజ్గిరి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు జెసిపాల్ ఆధ్వర్యంలో 131డివిజన్ సీనియర్ నాయకుడు రాధాకృష్ణ, ఆనందరావు, ఖయూమ్, ప్రదీప్ లు సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయభేరి బోగించి అధిష్టానానికి కానుకగా ఇవ్వాలని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీల అమలు

– 100 రోజుల గడువు ముగిసింది రైతులకు 500 బోనస్

– రెండు లక్షల రుణమాఫీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఇచ్చి ఓట్లు అడగాలి

– భారత రాష్ట్ర సమితి యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్



రాజాపూర్ మార్చి 27 (ప్రజాజ్యోతి):- కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఏవైతే హామీలు ఇచ్చారో అమలు చేయకుంటే ప్రజల్లో తిరుగుబాటు తప్పదు రాష్ట్ర సీఎం గారు మాట్లాడే మాటలు ఇవేనా పార్టీని బొందపెడతాం, పేగులు మెడకు వేస్కుంటా, తొక్కి నారా తీస్తా అని రాజ్యాంగా విరుద్ధంగా మాట్లాడటం కరెక్ట్ కాదని ఈ రోజూ జరిగే ఎమ్మెల్సి ఎన్నికల్లో మే నెలలో జరిగే పార్లమెంట్, తరువాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయొద్దని ప్రజలకు 420 అబద్దాపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చురాని, ఎన్నికలు ఏవైనా రాష్ట్రం కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం పోరాడే %దీ=ూ% పార్టీకే మద్దతు తెలపాలని యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ తెలిపారు

### ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు



కుత్బుల్లాపూర్ మార్చ్ 27(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్, 3వ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు షేక్ రఫియా బేగం ఆధ్వర్యంలో 3వ డివిజన్ వాసులు జి.లోకనాథ్, టి.శాంతి స్వరూప్, ఎం.రాము, ఏ.వేణు మాధవ్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థికసాయం



రాజాపూర్ మార్చి 27 (ప్రజాజ్యోతి):- రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన మొల్గర సత్యమ్మ(60) అనారోగ్యంతో మ-రణించారు. మృతికి సంతాపం తెలిపిన %దీ=ూ% పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నారాయణగౌడ్, వార్డు మెంబర్ రాములు బాల చెన్నయ్య, గోపాల్ రెడ్డి %దీ=ూ% నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాంకీ సమీపంలో ఉన్న వ్యాయామ శాల

## ముందర పెడుతున్న వాహనాలతో ఇక్కట్లకు గురవుతున్న కాలనీవాసులు

– కాలనీవాసుల ఫిర్యాదుతో పరిశీలిస్తున్న కార్పొరేటర్ శేషగిరిరావు



కుత్బుల్లాపూర్ మార్చ్ 27(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం గాజుల రామారం ప్రాంతంలోని రాంకీ సమీపంలో ఏర్పాటు చేసినటువంటి వ్యాయామశాల, మాల్ వల్ల రోడ్లపై వాహనాలు నిలుపుతుండడంతో కాలనీవాసులు ఇక్కట్ల గురవుతున్నారు. కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ శేషగిరిరావును కలిసి వారు పడుతున్న ఇబ్బందులను వివరించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ శేషగిరిరావు రాంకీ దగ్గర ఉన్న వ్యాయామశాల, మాల్ ను సందర్శించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారుల హెచ్చరించారు.

# మహనీయుల చరిత్ర నేటి యువతకు ఆదర్శం

– జ్యోతిరావు పూలే వందనాలు వీడియో ఆవిష్కరణ



**మొయినాబాద్, మార్చి 27 (ప్రజా జ్యోతి):** మహనీయుల చరిత్ర ఇప్పుడున్న యువతరానికి ఆదర్శంగా నిలవాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మూర్తి, కేకే. రాజా, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్.వరుణ్ కుమార్ అన్నారు. మారుతున్న సమాజానికి అనుకూలంగా సోషల్ మీడియా ప్రభావితం చేస్తున్న సందర్భంలో మహనీయుల చరిత్రను, వారు చేసిన పోరాటాన్ని ఒక పాట రూపంలో చిత్రీకరించినట్లు తెలిపారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు ఆధ్వర్యంలో రూపొందించిన మహాత్మా జ్యోతిరావు పూలే వందనాలు వీడియో సాంగ్ ఆవిష్కరణ మహోత్సవం మంగళవారం రాత్రి హైదరాబాద్ లకడికపూల్ లోని శాంతిచక్ర ఇంటర్నేషనల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మూర్తి,కే. కే. రాజా, అల్ ఇండియా అంబేద్కర్ య–ువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్.వరుణ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీడియో సాంగ్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుకూలంగా సోషల్ మీడియా ప్రభావితం చేస్తున్న సందర్భంలో కనుమరుగవుతున్న మహనీయుల చరిత్రను ఇప్పుడున్న యువతరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందుకే మహనీయుల పోరాటాన్ని పాట రూపంలో చిత్రీకరించి దాన్ని సమాజం ముందుకు తీసుకు వచ్చినట్లు చెప్పారు. బి.ఆర్ క్రియేషన్ తరపున యూట్యూబ్లో సాంగ్ అప్లోడ్ చేసినట్లు తెలిపారు. సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు జాతులను మేల్కొల్పడం అనేది ఒక చారిత్రాత్మక అవసరంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే తను మొట్టమొదటగా తన భార్యకు చదువు నేర్పించి, తద్వారా సమాజంలో ఉన్నటువంటి స్త్రీలకు చదువు నేర్పినటువంటి గొప్ప త్యాగమూర్తి జ్యోతిబాపూలే అని అన్నారు. అలాంటి వ్యక్తులపైన ఒక పాటను చిత్రీకరించడం అంటే అది ఖర్చుతో కూడుకున్నటువంటి పని అన్నారు. ఆ పని రాజు చేయడం ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, సమత సైనిక్ దళిత రాష్ట్ర అధ్యక్షుడు మాల రవీందర్, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, ప్రముఖ కవి, గాయకులు నేర్నాల కిషోర్, ప్రమోద్ కుమార్, బిఎస్పీ రాష్ట్ర నాయకులు దప్పు నర్సింగ్ రావు, ఉప్పరి శ్రీనివాస్, అప్పలరాజు, రచయిత పుట్ట శ్రీనివాస్, డైరెక్టర్ అభిషేక జంగ మేకగూడెం భిక్షపతి యాదవ్, వినయకుమార్, ప్రీతం, శ్రీకాంత్, కుమ్మరి జనార్దన్, గుర్రాల భాస్కర్, బొంపల్లి ప్రవీణ్ జె. కృష్ణ, పాల్గొన్నారు.

# చేవెళ్ల మల్లన్న గుడి నిర్మాణానికి భారీ విరాళం

– 30 లక్షలు విరాళం అందజేసిన చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి



**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో మల్లన్న గుడి నిర్మాణం కోసం చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ అగిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి భారీ విరాళం అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో కురుమ సంఘం నాయకులకు 30 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా శైలజ ఆగిరెడ్డి దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... కోరిన కోరికలు తీర్చే మల్లన్న స్వామి దేవాలయ నిర్మాణంలో భాగస్వాములు అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. గుడి నిర్మాణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, దండు సత్యం, గుత్తి మల్లేష్, టేకులపల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవుని పడకల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన కడ్తాల్ ఎస్సై వరప్రసాద్



**(ప్రజా జ్యోతి మార్చ్27/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి దేవుని పడకల్ గ్రామంలో బ్రహ్మోత్సవాల భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం కడ్తాల్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై వర ప్రసాద్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు ఈ శుభదినం సందర్భంగా ఎస్సై వరప్రసాద్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం గ్రామాల ప్రజలు హాయ్ హొరుగాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం అర్చకులు పద్మ అయ్యగార్ పూలమాలలతో ఎస్సై వరప్రసాద్ దంపతులకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో స్వామి గౌడ్ కుమ్మరి మల్లేష్,మహేష్ గౌడ్,మద్దూరి మహేష్,ఎడ్ల రాజు,గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోనూ ప్రజా యాత్ర: కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మార్చి27(ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని,అందుకే ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్లె నియోజకవర్గం అజీజ్ నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజా ఆశీర్వాద యాత్ర ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందన్నారు. గురువారం 28వ తేదీ ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. శంషాబాద్ అమ్మపల్లి దేవాలయం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని,ప్రతిరోజు 10 నుంచి 20 గ్రామాలను తిరుగుతూ ప్రజలు చైతన్యవంతులు చేయడం జరుగుతుందన్నారు.నాలుగు నియోజవర్గంలో యాత్ర కొనసాగుతుందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ ఏడు ఏండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గడప గడపకు తెలిసేవిధంగా చేయడం కోసమే ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించడం జరుగుతోందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు.బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.మోదీ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ వెళ్ళి వివరించాలని తెలిపారు.గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు.పది సంవత్సరాలలో బీఆర్ఎస్ తెలంగాణను అప్పులపాలు చేయగా,అధికారం కోసం కాంగ్రెస్ వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేసే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఈత బోధ చేశారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జ్ఞానేశ్వర్, యువ నాయకుడు వైభవ్ రెడ్డి,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పరమేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ వెంకట్ రెడ్డి, బీజేవైఎం నాయకుడు శ్రీకాంత్, రవి యాదవ్, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎలుగంటి జన్మదిన వేడుకలు

– మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన ఫామ్ హౌస్ లో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పామేన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్ దావల్ గారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శాలువతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ప్రజాసేవలో ముందుండే నాయకుడు ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన నిన్ను నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో పార్టీలో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రజలకు మరింత సేవ చేయాలని అన్నారు. మధుసూదన్ రెడ్డికి చెవుల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అభిమానులు భారీగా తరలివచ్చి జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యం కోసమే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు

– సొసైటీ జిల్లా చైర్మన్ ఎస్ఎన్ రెడ్డి

– వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరం



**యాచారం, మార్చి 27 (ప్రజాజ్యోతి)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా సౌజన్యంతో మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా సౌజన్యంతో క్యాంపు ఇన్చార్జి బన్నె శ్రీశైలం ఆధ్వర్యంలో 60 ఏళ్లు పైబడిన వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో వృద్ధులకు, దివ్యాంగులకు బీపీ, షుగర్ ఇతర సాధారణ జబ్బులకు వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 100 వందమందికి నెలకు సరిపడా ఉచిత మందులను అందజేశారు. సొసైటీ చైర్మన్ ఏఎన్ఎస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గ్రామీణ ప్రాంత ప్రజల మెరుగైన ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత శిబిరాల ద్వారా వైద్య సేవల్ని నిర్వహిస్తుందని సాధారణ జబ్బులతో ఇబ్బందులు పడుతున్న వయోవృద్ధులకు, దివ్యాంగులకు మెరుగైన వైద్య సేవలను అందించే లక్ష్యంగా రెడ్ క్రాస్ సొసైటీ పనిచేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని వైద్య సేవల్ని విస్తృతం చేసేందుకు రెడ్ క్రాస్ సొసైటీ నిరంతరం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొరుగు శివలీల, వైద్య బృందం, పల్లె దావఖాన వైద్యురాలు యశోద, ఏఎన్ఎం సుశీల, బుజ్జమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని అందించాలి

– బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష

– మండల కేంద్రంలో సురక్ష మల్టీస్పెషాలిటి ఆసుపత్రి ప్రారంభం



**యాచారం, మార్చి 27 (ప్రజాజ్యోతి):** ప్రజలకు తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవల్ని అందించాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నూతన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని కొప్పు భాష ఆస్పత్రి నిర్వహకులతో కలిసి ప్రారంభించారు. భాష మాట్లాడుతూ.. ఆసుపత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని అనారోగ్యంతో ఆసుపత్రికి చేరే పేద ప్రజలకు వైద్య సేవలను అందించాలని కోరారు. అనారోగ్య సమయంలో వైద్యులే దేవుళ్ళని భావిస్తారని వైద్యులు అందించే సేవలు రోగుల పాలిట వైద్య సేవలు మరింత దోహదకారిగా ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ హాస్య మాట్లాడుతూ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన వైద్యం అందించబడునని ప్రజలకు తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలను అందించడమే ఆసుపత్రి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు ముత్యాల నవీన్, కొంగర గణేష్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి అభినందనలు

– మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్



**రాయపోల్ మార్చ్ 27 (ప్రజా జ్యోతి):** రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా సిద్దిపేట మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి నివాసంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో సుదీర్ఘకాలం పిడి, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా పనిచేసిన అనుభవం, పరిచయాలు వెంకటరామిరెడ్డికి ఉన్నాయన్నారు. అందుకోసమే కేసిఆర్ వెంకటరామిరెడ్డిని మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చి ఎన్నికలలో గెలుపొందిందని 100 రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏ ఒక్క గ్యారంటీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పై ప్రజలలో వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. కావున బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ ప్రజల పక్షాన పోరాడడానికి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలసీనియర్ నాయకులు చింతకింది మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : బీఆర్ ఎస్








**మల్కాజిగిరి, మార్చి 27, (ప్రజాజ్యోతి):** బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ బుధవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం సమావేశానికి మల్కాజి గిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ ల కార్పొరే టర్లు, నాయకులు భారీ గా తరలి వెళ్ళారు. గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ నుంచి భారీ గా నాయకులు తరలి వెళ్ళి, అక్కడ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజి గిరి పార్లమెంటు నియోజ కవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని కలిశారు. అదే విధంగా తెలంగాణ ఉద్య మ కారులు , బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, దుంబా ల సత్తయ్య తదితరులు మాజీ మంత్రి,చేవెళ్ల ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు, పార్టీ శ్రేణులకు ఎన్నికల ప్రచారం సరళిపై దిశా నిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశా రు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ సత్తా చాటుతామ న్నారు.

# ఎంపి ఎన్నికల్లో గెలుపు ప్రతి ఒక్కరు కోసం కృషి చెయాలి



**మహబూబ్ నగర్ మార్చి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )** పార్లమెంటు మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని డికె. అరుణ నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డికే అరుణ మాట్లాడుతూ పార్ల మెంట్ ఎన్నికల లో గెలుపు కై ప్రతి ఒక్కరు భాద్యత యువతంగ పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో నాగురావు నామాజీ,డోకుర్ పవన్ కుమార్. కొండయ్య,సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, పగడల శ్రీనివాస్, రాజవర్ధన్ రెడ్డి, నర్సింలు గౌడ్, పాండురంగ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రథంగ పాండురంగ రెడ్డి,కృష్ణవర్ధన్ రెడ్డి,అచ్చుగట్ల అంజయ్య ,కె.సతీష్ కుమార్, రమేష్, బుడ్డన్న సాహితీ రెడ్డి,బల తిపురసుందరి,పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణి



**మహబూబ్ నగర్ మార్చి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )** నేడు జరుగనున్న మహ బూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి 10 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఊప ఎన్నిక సాధారణ పరిశీలకురాలు, ఏ . వాణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు.

## స్కూల్ హెచ్ఎం నరసన్న పదవి

# విరమణ మహోత్సవంలో పాల్గొన్న అధికారులు

**మానవపాడు,(ప్రజా జ్యోతి) మార్చి 27.** జోగులాంబ గద్వాల జిల్లా. మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ బుధవారం పదవి విరమణ పొందిన నరసన్న. ఈ సందర్భంగా పదవీ విరమణ కార్యక్రమంలో డిఎండి తాహేర్., డాక్టర్ పి. హుస్సేన్ మాట్లాడుతూ..వృత్తి పట్ల అంకితభావం నిబద్ధత కష్టపడి స్కూల్ అభివృద్ధికి పిల్లలకు పాఠాలు చెప్పే విషయంలో విశిష్టమైనటువంటి సేవలు అందించడం జరిగిందని కొనియాడారు. స్కూలుకు సమయానికి వస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవి విరమణ తప్పదు. పదవి విరమణ అనంతరం ఆయన యొక్క శేష జీవితం దేవుడి దయతో ప్రశాంతంగా, ఆనందంగా గడుపుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డి ఎం డి తాహెర్, జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి వర్కింగ్ ప్రెసిడెంట్ పి హుస్సేన్, వివిధ మండలాల ఎంఈఓ లు, వివిధ స్కూల్ టీచర్లు, చెన్నిపాడు స్కూల్ టీచర్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఎమ్మెల్సీ కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ మార్చి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసన మండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ఏప్రిల్ 2 న ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) లో జరుగనున్నందున కౌంటింగ్ ఏర్పాట్లును రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ బుధవారం పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రం లో బ్యాలెట్ బాక్స్ లు భద్ర పరిచే స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాల్ లో చేయవలసిన ఏర్పాట్లు పరిశీలించారు. కౌంటింగ్ ఏజెంట్ లు, కౌంటింగ్ సిబ్బంది ప్రవేశానికి ప్రత్యేక దారి, బారి కేడింగ్ పై, పంచాయతీ రాజ్ అధికారులకు సూచనలు చేశారు. ఈ నెల 28 న పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుండి వచ్చే బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ సామాగ్రి రిసెప్షన్ కేంద్రం లో అంద చేసేందుకు కౌంటర్ ల ఏర్పాట్లు పై అర్.డి. ఓ కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ.ఈ నరేందర్ రెడ్డి, అర్.డి.ఓ నవీన్ తదితరులు ఉన్నారు

# నేడు జరిగే ఎం ఎల్ సి ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముసిని వెంకటేశ్వర్లు





**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 27 :** గురువారం జరుగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముసిని వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు.బుధవారం గద్వాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం(ఎం.పి.డి. ఓ) లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి (ఎం.ఎల్.సి) ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రం వద్ద అన్ని మౌలిక సదుపాయాలతో పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేటట్లు చూసుకోవాలన్నారు.జిల్లాలో 225 మంది ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలియజేశారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గం ఇద్దరు శాసన సభ్యులు, ఎం.ఎల్.సి 1, జెడ్పిటిసి 12, మున్సిపాలిటీల వారిగా గద్వాల్ 37, అయిజ 20, వడ్డేపల్లి 10, అలంపూర్ 10 మంది కౌన్సిలర్లు , ఎం.పి.టి.సి. లు మండలాల వారిగా గద్వాల్ 13, ధరూర్ 12, కేటిదొడ్డి 11, గట్టు 15, మల్దకల్ 13, అలంపూర్ 05 , ఉండవెల్లి 10, అయిజ 15, వడ్డేపల్లి 05 ,ఇటిక్యాల 15, మానవపాడు 09 , రాజోలి 10 మొత్తం 225 మంది ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీ ల పరిధి మార్క్ చేసి బార్కేడింగ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని , క్యు పద్ధతి పాటించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ కాంతమ్మ, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

# హైందవ సంస్కృతినీ కించపరిచే విధంగా మాట్లాడినా ప్రభుత్వ టీచర్‌ను విధుల నుండి తొలగించాలి

### – కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన హిందూ వాహిని వనపర్తి జిల్లా శాఖ

**వనపర్తి టౌన్, మార్చి 27 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలోని (ఎస్జిటి) గా పనిచేస్తున్న టీచర్ భీముడి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి భాను ప్రకాష్ కు హిందూ వాహిని జిల్లా శాఖ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందూ జిల్లా యువ వాహిని ప్రముఖ్ శరత్ గౌడ్ మాట్లాడుతూ.. ఎదుల గ్రామంలో ఒక యువకుని పెళ్ళిలో బ్రాహ్మణుడు చేసిన పెళ్లిని అతడు చదివిన మంత్రాలను తప్పు బట్టి అతడు తన చదివిన మంత్రాలను బూతులుగా వక్రీకరించి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ఇతర మతం గురించి నాస్తిక ఆలోచనలతో మత ఘర్షణలు లేవనెత్తే దిశగా మాట్లాడడం జరిగిందనీ (నామధేయస్య అంటే బూతు పదం) అని అర్థమని బ్రాహ్మణులతో పెళ్లిళ్లు మనం జరుపుకూడదనీ మనకు మనమే సొంతంగా పెళ్లిళ్లు చేసుకోవాలని అక్కడ వాళ్లకు వివరించడం జరిగిందని ఆరోపించారు. ఇలాంటి మాటలను హిందూ వాహిని జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోందనీ విద్యార్థులకు చదువులు చెప్పి వాళ్లని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దే స్థాయిలో ఉపాధ్యాయులు ఉండాలే కానీ ఇలంటి మత ఘర్షణలకు దారితీసే విధంగా మాటలు మాట్లాడడం మంచి పద్ధతి కాదని కులాల మధ్య చిచ్చుపెట్టే మాటలు చెప్పి ప్రజలని ఇక్కడ అమాయక విద్యార్థులని అర్బన్ నక్సలుగా తీర్చిదిద్దే క్రమంలో అట్టి భీముడి వ్యవహరిస్తున్నాడనీ విమర్శించారు. కావున ఇలాంటి వారి వల్ల సమాజానికి చేటు కావున ఇతనిపై కేసు నమోదు చేసి ప్రభుత్వం తరుఫున కఠిన చర్యలు తీసుకుని విధుల నుండి తొలగించాలని హిందూ వాహిని జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. అతనిపై ప్రభుత్వ పరమైన చర్యలు లేని యెడల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తూ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హర్ష, సోషల్ మీడియా ఇంచార్జ్ పుల్లపాటి అంజి, పట్టణ కన్వీనర్ నంద భరత్, ధీరజ్ తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగాలలో రాణించాలి

### – ఎస్బిఐ బ్యాంకు పిల్డ్ ఆఫీసర్ గిరి



**మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 27.** పురుషులకు సమానంగా మహిళలు వ్యాపార, ఉద్యోగ రంగాలలో రాణించినప్పుడే కుటుంబాలలో ఆర్థిక స్థితిగతులు మారుతాయని మానవపాడు ఎస్ బి ఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ గిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎదురుగా స్వాతి కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ దుకాణాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చదువు, ఉద్యోగం, వ్యాపారం, మహిళా సంఘాల ద్వారా మహిళలు అభివృద్ధి చెందాలని అన్నారు. దేశంలో మహిళలు ఉద్యోగాల తో పాటు, వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ కుటుంబాలకు తమ వంతు తోడ్పడును అందిస్తున్నారని అన్నారు. మహిళలు వ్యాపారాలు చేసి పురుషులకు తక్కువ కామని నిరూపించాలని అన్నారు. శుభకార్యాలకు, పెళ్లిలకు, మహిళలు చీరలపై, బౌజులపై డిజైన్ల కోసం కర్నూల్ కి వెళ్లి డిజైన్లు వేయించుకోవడం మహిళలకు చాలా కష్టంగా మారింది. మానవపాడు లో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వర్క్ పెట్టడం వల్ల మండలంలో ఉన్న గ్రామీణ ప్రాంత మహిళలకు అంత దూరం వెళ్లకుండా ఇక్కడే డిజైన్లు బ్లౌజులు, చీరలపై ముద్రించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, పావని, శ్రీ మోతి బాయి, లావణ్య, శోభ, సంధ్యారాణి, నాగేశ్వరరావు, పవన్ కుమార్, ఆర్ఎంపీ డాక్టర్ హుస్సేన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# 29 న సిద్దిపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

### – నియోజకవర్గ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలి

### – మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట మర్చి 27,( ప్రజాజ్యోతి ):** సిద్దిపేట లో ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం 29వ తేదీ శుక్రవారం రోజున మధ్యాహ్నం 12గంటలకు సిద్దిపేట లోని కొండమల్లయ్య గార్డెన్ లో 3వేల మంది తో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం తెలిపారు. మండల, పట్టణ నాయకత్వం సమన్వయం తో పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశం కు తరలివచ్చేల చూడాలన్నారు మహిళా విద్యార్థి, యువత ఇతర గ్రామ స్థాయి అనుబంధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

# శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డి ఎం అండ్ హెచ్ ఓ



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** వైద్య శాఖలో పనిచేస్తున్న జిల్లా సీనియర్ ఎంటమాలజిస్ట్,సి హెచ్ ఓ కొండపాక మండలం మర్పడగ గ్రామానికి చెందిన ఏర్వ శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో మరణించడం తో ఆయన కుటుంబాన్ని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు వైద్య శాఖలో ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ వారితో పంచుకున్నారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొండపాక ఎంపీపీ పై అవిశ్వాసం నెగ్గేనా..?

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక** సిద్దిపేట జిల్లా కొండపాక మండల బిఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఎంపీపీ తమకు నిధులు మంజూరు చేయించడంలో విఫలమయ్యారని, వందల సార్లు అభివృద్ధి కోసం ఎంపిటిసి లకు నిధులు కేటాయించేలా చూడాలని వేడుకున్నా పట్టించుకోలేదని కొంతమంది ఎంపిటిసిలు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఎంపీపీ పై ఎంపిటిసిలు ఈ నెల 5 తేదీన గజ్వేల్ ఆర్డీఓ కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు. అప్పటి నుండి క్యాంపు రాజకీయాల్లో ఉన్న ఎంపీటీసీలు గురువారం నేరుగా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుంటారని తెలుస్తోంది. ఎంపీపీ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా లేక వీగి పోతుందా అనే సందిగ్ధంలో మండల నేతలు ఉన్నారు.

# నిండు మనసుతో ఆశీర్వదించండి

– మీలో ఒకరినై సేవకుడిగా పని చేస్తా – మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి



**సిద్దిపేట మార్చి 27,(ప్రజాజ్యోతి):** సిద్దిపేట లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశం లో పాల్గొన్నారు మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించండి..మీలో ఒకరినై సేవకుడిగా పని చేస్తా అన్నారు.నా విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలి అన్నారు ఈ ప్రాంత ప్రజల సమస్యల మీద లోతైన అవగాహన ఉంది అన్నారు. మెరుగైన పనితీరుతోనే ఇక్కడే పీడీ గా, జాయింట్ కలెక్టర్ గా, కలెక్టర్ గా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో పనిచేయడం జరిగిందన్నారు. ఉద్యోగ జీవితంలో మచ్చ లేని మనిషిగా పేరు తెచుకున్నాను.అని కలెక్టర్ కు రాజీనామా చేసి ప్రజా సేవలోకి అడుగుపెట్టిన అన్నారు నా నుండి అధికారిగా ఎవరికైనా ఇబ్బంది కలిగితే పెద్ద మనసుతో క్షమించలి అని కోరారు.మెదక్ పార్లమెంటు స్థానంలో ప్రతి సారి బీఆర్ఎస్ జెండా ఎగురుతూ వొచ్చింది. ఈప్రాంతంలో సుశిక్షితులైన, ఖరుడు గట్టిన ,నిస్వార్థమైన బీఆర్ఎస్ కార్యకర్తలు ఉండటం తన అదృష్టం అన్నారు.ఆస్తులు, అంతస్థుల కోసం రాజకీయాల్లోకి రాలేదు. కలెక్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయిలో ప్రజాసేవ చేయడానికి వచ్చా.అన్నారు ఒకప్పుడు కరువు,కాటకాలకు చిరునామాగా ఉన్న సిద్దిపేట ప్రాంతాన్ని కల్పతరువు గా తీర్చిదిద్దడంలో నా పాత్ర కూడా ఉన్నందుకు గర్వంగా ఉంది. అన్నారు ప్రజా సమస్యల పరిష్కారంలో దీక్షాదక్షత కలిగిన కేసీఆర్ , హరీష్ రావు పర్యవేక్షణలో పనిచేయడం వల్లనే ఒక అధికారిగా ప్రజల మన్ననలు పొందగలిగాను.అన్నారు

**– ఉద్యోగిగా కాదు... ఒక సమాజ సేవకునిగా పని చేశారు**

సిద్దిపేట కలెక్టర్ గా మీ ఉద్యోగ నిర్వహణ లో ఒక ఉద్యోగిగా కాదు సామజిక బాధ్యత గా మీరు ప్రజలకు సేవలిందించి సిద్దిపేట జిల్లా లో అభివృద్ధి కి గొప్ప మార్పు తెచ్చారు అని, సిద్దిపేట లో పలు సంఘాల ప్రతినిధులు అన్నారు..సిద్దిపేట ప్రయివేట్ స్కూల్ అస్సోసియేషన్స్, ముస్లిం పెద్దలు, అద్వకెట్స్ అస్సోసియేషన్, సిద్దిపేట జిల్లా పద్మ శాలి సమాజం, సిద్దిపేట డాక్టర్స్ ఐ ఎమ్ ఐ వారు కలసి మేము మాజీ కలెక్టర్ వెంకట్రామా రెడ్డి కే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమన్నారు.

## ఏసీబీ కి చిక్కిన గుండుమాల్ తహశీల్దార్ పాండు నాయక్






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 27:**నారాయణపేట జిల్లా గుండుమాల్ మండల తహశీల్దార్ పాండు నాయక్ ను ఏసీబీ డీఎస్పీ బి.శ్రీకృష్ణ గౌడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నరు.బుధవారం మండల కేంద్రంలో రైతు మల్లేష్ దగ్గర తహశీల్దార్ 3000 లంచం డిమాండు చేశాడు ఎందుకు అని అడగగా ఇక్కడ అలాగే ఉంటది అని సమాధానం ఇచ్చాడు.రైతు మల్లేష్ ఏసీబీ సమాచారం ఇవ్వగా నేడు డైరెక్ట్ గా పట్టుకున్నారు.అవినీతి అధికారులను ఇలాగే పట్టించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 27** గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేష్ తెలిపారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజున ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు ప్రతి గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరగనిచో రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా నీరు అందే విధంగా చూడాలన్నారు అప్పటికి సమస్య తలెత్తినచో ప్రైవేట్ బోర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అడిషనల్ కలెక్టర్ రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ కిషన్ పంచాయతీ సెక్రెటరీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు

# అటో.. ఇటో..?

- బిఆర్ఎస్ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్, బీజేపీలోకి వెళ్లేందుకు మొగ్గు
- చేరికలపై కమలం దృష్టి
- ఇప్పటికే కాంగ్రెస్ జోరు
- 'కారు'ను ఖాళీ చేస్తున్న 'హస్తం'
- తామూ తెరతీస్తామంటున్న కాషాయ పార్టీ



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 27(ప్రజా జ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల తర్వాత జిల్లాలో రాజకీయ పరిస్థితులు శరవేగంగా మారిపోతున్నాయి.పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికలతో బేజారవుతుండగా, ఇదే అదనుగా అధికార కాంగ్రెస్ చేరికల జోరు పెంచుతోంది.ఇప్పటికే వనపర్తి మున్సిపాలిటీ 'కారు'పార్టీ ఇద్దరు కౌన్సిలర్లు, బీజేపీ నుంచి ఇద్దరు మహిళా కౌన్సిలర్లతో పాటు.. వారి భర్తలను కాంగ్రెస్ లాగేసుకుంది.పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలోకే వెళ్లారు. మరికొందరు రేపోమాపో అన్నట్లు క్యూకట్టారు.అలాగే బిఆర్ఎస్ కు చెందిన జిల్లా పరిషత్ ఛైర్మెన్. లోక్ నాథ్ రెడ్డి, క్రమ శిక్షణ కమిటీ చైర్మన్.పురుషోత్తం రెడ్డిలు బీజేపీలో చేరారు. దీంతో మాజీమంత్రి, బిఆర్ఎస్ సీనియర్నేత సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పరిస్థితిపై అయోమయంలో పడ్డారు.బీఆర్ఎస్ను కాంగ్రెస్ ఖాళీ చేస్తుంటే.. బీజేపీ కూడా తేరుకుంటోంది. త్వరలోనే తమ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని ప్రకటిస్తోంది.

**అందరూ 'అధికారం'వైపే..**

రాజకీయంలో ఉన్నవాళ్లు ఎప్పుడూ అధికారంలో ఉండాలనే కోరుకుంటారు.పవర్ మహిమ అలాంటిది. ఏ పని కావాలన్నా.. అధికారం చేతిలో ఉంటేనే అవుతుంది. అందుకే.. రాజకీయాల్లో జంపింగ్ జపాంగ్లు ఎక్కువ. తాజాగా జిల్లాలోనూ జాయినింగ్స్ సీజన్ నడుస్తోంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోవడం,కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సినిమా మొత్తం మారిపోయింది. వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొల్లాపూర్, దేవర కద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచాయి.ఇక బీఆర్ఎస్ దారుణంగా ఓడిపోయింది.పదేళ్లపాటు అధికారాన్ని అనుభవించిన ఆపార్టీ సీనియర్ నేతలు,నాయకులు ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు.'పవర్' కోసం పార్టీమార్పునకే జైకొడుతున్నారు. బీఆర్ఎస్ నేతల్లో అధికశాతం అధికార కాంగ్రెస్ వైపు వెళ్తున్నారు.

**'కారు' ఖాళీ చేసేదాకా..**

ఓటమితో కుంగిపోయిన బీఆర్ఎస్ను పూర్తిగా ఖాళీ చేసేదాకా హస్తం నేతలు వదిలేలా లేరు.పార్లమెంట్,మున్సిపల్, స్థానిక ఇలా వరుస ఎన్నికలే లక్ష్యంగా గులాబీపార్టీలోని సీనియర్లు,పట్టున్న నేతలను కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారు.బీఆర్ఎస్ నుంచి జిల్లా పరిషత్ ఛైర్మెన్.లోక్ నాథ్ రెడ్డి, జిల్లా క్రమ శిక్షణ కమిటీ ఛైర్మెన్.పురుషోత్తం రెడ్డిలు బీజేపీలోకి వెళ్లగా.. వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు సత్యం సాగర్, విభూది నారాయణలు కాంగ్రెస్లో చేరారు.మరికొంతమంది రేపోమాపో చేరేందుకు రెడీగా ఉన్నారు. ఎంపిటిసి నుంచి పెద్దమందడి ఎంపిపి అయినా..మేఘా రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా





గెలిచిన తర్వాత మాజి మంత్రి. నిరంజన్ రెడ్డికి అడ్డుకట్ట వేసేందుకు సీరియస్గా కృషిచేస్తున్నారు.'కారు'ను మొత్తం ఖాళీ చేసి, నిరంజన్ రెడ్డిని ఏకాకిని చేస్తామన్నట్లు కనిపిస్తున్నారు.

**చర్చిస్తున్న సీనియర్లు..**

ఒకప్పుడు టీడీపీలో వెలుగు వెలిగి, ఆ తర్వాత బీఆర్ఎస్లోనూ బడానేతలుగా కొనసాగిన సీనియర్ నేతలూ కారు దిగేందుకు సిద్ధమవుతున్నారు.ఏపార్టీలో చేరాలనే దానిపై అంతర్గతంగా వారు చర్చిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే తమ అనుచరులు,బంధుమిత్రులతో నూ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.వనపర్తి మున్సిపాలిటీ నుంచి కొందరు కొందరు కౌన్సిలర్లు బిఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లేక.. బీజేపీలోకి చేరే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**బీజేపీలో పెరిగిన చేరికలు..**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత వనపర్తి జిల్లాలో బీజేపీ జోరూ పెంచింది.ఇప్పటికే జిల్లా పరిషత్ ఛైర్మెన్. లోక్ నాథ్ రెడ్డి,మరో ముఖ్యనేత చేరికతో వనపర్తి మండలం నుంచి బీజేపీలో చేరికలు పెరిగాయి.వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు..నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పట్టున్న ముఖ్య నేతలపై దృష్టి పెట్టారు.జిల్లా అధ్యక్షులుగా నారాయణ బాధ్యతలు చేపట్టిన తర్వాత బీజేపీలో జోష్ పెరిగింది. వనపర్తి జిల్లా కేంద్రం నుంచి చాలా మంది ముఖ్య నేతలు చేరే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# ఘనంగా ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

– పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో

హాజరైన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,
కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు





**శివంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు,రాజిరెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజల మధ్య భారీ ఊరేగింపుతో డీజే సౌండ్లతో, కళాకారుల నృత్యాలు గేయాలతో,కళాబృందాలతో, శివంపేట మండల కేంద్రంలో ఆవుల రాజిరెడ్డి 53వ జన్మదిన వేడుకలు జరిగాయి,సందర్భంగా 53 కిలోల భారీ కేకును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఉమా లక్ష్మీకాంతం,కమలాపూల్ సింగ్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్,నారా గౌడ్,వారాల గణేష్,గౌరీ శంకర్,ఆంజనేయులు, ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్,నారాయణ,కృష్ణ,ఒరే మల్లేష్,పిఎన్జి యువసేన సభ్యులు మండలంలోని,గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ జన్మదిన వేడుకలు పాల్గొన్నారు,ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పులిమామిడి నవీన్ గుప్తా,

# పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలి

– జిల్లా కలెక్టర్ కె శశాంక

– పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను చేపట్టాలి




**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** పార్లమెంటు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక.. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించు పోలింగ్, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అందజేయడం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, తదితర అంశాలపై దిశా, నిర్దేశం చేసారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల విధులను నిర్వహించు ప్రతి ఒక్కరూ తమ ఓటు వేసేలా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఫారం – 12 అందించి, పోస్టల్ బ్యాలెట్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అన్ని వివరాలతో దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసే విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా ఏర్పాట్లను వేగవంతంగా చేయాలన్నారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హెూమ్ ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కృష్ణరెడ్డి, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో రజాకార్ సినిమా ప్రత్యేక ప్రదర్శన

– ప్రజల కోసం రజాకర్ సినిమా షో ను బుక్ చేసిన బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల మార్చి 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో మణికంఠ సినిమా థియేటర్లో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రజాకర్ సినిమా షో బుక్ చేశారు. ఈ ప్రత్యేక ప్రదర్శనను చేవెళ్ల గ్రామ ప్రజలు బిజెపి నాయకులు పాల్గొని సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రజాకర్ సినిమాను చూడాలన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన సమయంలో నిజాం హైదరాబాదును భారతదేశంలో విలీనం చేయకుండా ప్రజలను బానిసలు వల్లే హింసించేవారు. హైదరాబాద్ ను భారత దేశంలో విలీనం చేసే సంఘటనలతో సినిమాను డైరెక్టర్ తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరూ చరిత్రను తెలుసుకోవాలని ఉద్దేశంతో రజాకర్ సినిమాను చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తొర్రూరు (జె) సొసైటీ చైర్మన్ మైసులు పై వీగిన అవిశ్వాసం

– అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సొసైటీ ఛైర్మన్ మైసులు

– నాటకీయ పరిణామాల మధ్య వీగిన అవిశ్వాసం

– రాజకీయంగా పావులు కదిపిన ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి మార్చి 27(ప్రజాజ్యోతి):–** వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఎల్లరాయిని తొరూరు(జె) లో సొసైటీ చైర్మన్ గోనెల మైసులు పై కార్యవర్గ సభ్యులు గత నెల 28 వ తేదీ న అవిశ్వాసం పెడుతూ తీర్మానం చేసి జిల్లా సహకార సంస్థ అధికారికి తీర్మానం సమర్పించారు. జిల్లా సహకార అధికారి ఈ నెల 6 వ తేదీన ఛైర్మన్ మైసులు తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ 27వ తేదీ అవిశ్వాసం ఉ ంటుందని తెలుపుతూ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం సొసైటీ సహాకార జిల్లా అధికారుల సమక్షంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ అవిశ్వాస తీర్మానంలో ఏడుగురు సభ్యులు ప్రస్తుత చైర్మన్ కి అవిశ్వాసం తెలిపితే అవిశ్వాస తీర్మానం పూ–ర్తవుతుంది. కానీ ఒకే ఒక సభ్యుడు అవిశ్వాస తీర్మానంలో హాజరై మిగతా సభ్యుల గైర్హాజర్తో అవిశ్వాసం వీగిపోయినట్లు అయిందని ఎన్నికల అధికారి తెలిపారు.

**అవిశ్వాస తీర్మానంపై ఆరోపణలు**

గత నెలలో గందరగోళ పరిస్థితులలో 9 మంది సభ్యులు జిల్లా అధికారులకు అవిశ్వాస తీర్మానాన్ని సమర్పించి గోనెల మైసులు సొసైటీ కీ సంబంధించినటువంటి లావాదేవీలపై అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని ఆ కారణం చేత అవిశ్వాస తీర్మానం చేసి జిల్లా అధికారులకు ఇస్తున్నామని వారు ప్రకటించిన నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేశారు. కానీ సభ్యుల విషయంలో రాజకీయ కోణాల, రాజకీయ పలుకుబడులు, రాజకీయ కుట్రలు జరిగి ప్రస్తుత చైర్మన్ మైసులు పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. మైసులు టిఆర్ఎస్ పార్టీకి సంబంధించినటువంటి వ్యక్తిగా ఉండడం వలన గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి చైర్మన్ పై ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఆమె అత్త నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు రాజకీయ కోణంతో పావులు కల్పగా మైసులు బి ఆర్ ఎస్ పార్టీ కీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరి ఝాన్సీరెడ్డి అండదండలతో ఈ అవిశ్వాసం తీర్మానంలో నెగ్గినట్లు పలువురి గుసగుసలు, విశ్వసనీయ సమాచారం. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఆమె అత్త నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి లు పని చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**కార్యవర్గ సభ్యులకు విందులు వినోదాలు**

ఈ అవిశ్వాస తీర్మానంలో మైసులు నెగ్గడానికి బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకి వచ్చి అధికార పార్టీ ఐన కాంగ్రెస్ పార్టీ లో చేరాలని కాంగ్రెస్ పార్టీ మండల, నియోజకవర్గ నాయకులు తీవ్ర స్థాయిలో వత్తిడి చేసినట్టు సమాచారం. ఇందుకు గాను కార్యవర్గ సభ్యులకు పాలకుర్తి దాభాలలో విందులు ఏర్పాటు చేసి,ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల సమర్పించి వారిని జిల్లా దాటించినట్టు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలువ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికల్లో రాజకీయ ప్రమేయం లేకుండా ఉండాల్సిన దశలో ఎప్పుడో జరిగిన ఎన్నికలను, పదవీ కాలం సుమారు పది నెలలె ఉన్నా , ప్రభుత్వం మారగానే కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడి పార్టీ లను దృష్టిలో పెట్టుకొని పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఆమె అత్త నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.